జాలర్ల వలలో చిక్కిన కొండచిలువ

చేపలజాలర్ల వలకు చిక్కిన కొండచిలువ

కోడేరు డిసెంబర్ 22 : మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలోని ఖానాపూర్ శివారులో జొన్నలబొగడ రిజర్వాయర్‌లో చేపలకోసం జాలర్లు వేసినవలలో ఓ భారీ కొండచిలువ చిక్కింది. జాలర్ల వివరాల మేరకు.. ఆదివారం తెల్లవారు జామున రిజర్వాయర్‌లో చేపల కోసం జాలర్లు పుట్టిలో వెళ్లి వలలు వేశారు. అయితే ఓ వలలో 10ఫీట్ల పొడవున్న ఓభారీ కొండచిలువ పడింది. దీంతో పెద్దచేప పడిందని సంబుర పడ్డారు. రిజర్వాయర్ కట్టవద్దకు తీసుకువచ్చి వల నుకిందికి దింపి చూడగా కొండచిలువగా గుర్తించారు. దానిని తాళ్లతో బంధించి కట్టివేశారు. అనంతరం అటవీశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించినట్లు వివరించారు. కాగా రిజర్వాయర్ చుట్టుముట్టు పెద్దపెద్ద గట్లు దట్టమైన అడవులున్నాయి. గట్లనుంచి కొండచిలువలు వచ్చినట్లు వారు చెబుతున్నారు.

టూరిస్ట్‌హబ్‌గా నల్లమలను మార్చేందుకు కృషి

ఉమామహేశ్వరంలో పర్యటిస్తున్న రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి

- రాష్ట్రపర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 22 : నల్లమల ప్రాంతాన్ని టూరిస్టు హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి ఆయన మండలంలోని రంగాపూర్ శివారులో ఉమా మహేశ్వరంలో పర్యటించి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. నల్లమలప్రాంతంలో ఉన్న పర్యాటక ప్రాంతాలు, ఆలయాలను గుర్తించామని వాటిని టూరిజం హబ్‌గా మారుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా చైర్మన్ గంగాపూరం రాజేందర్, ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, మార్కెట్ చైర్‌పర్సన్ రజిత, పాలకమండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కల్వకుర్తిలో సెమీక్రిస్మస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కశిరెడ్డి

కల్వకుర్తి/వెల్దండ, డిసెంబర్ 22 : పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అధికారికంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో క్రైస్తవులులు, నాయకులు పాల్గొన్నారు. కాగా వెల్దండలో ఎమ్మెల్యే కశిరెడ్డి ఎంబీ చర్చి లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ 104 ఉద్యోగి మృతి

ముత్యాలు (ఫైల్)

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 22 : అప్పులబాధతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి జిల్లాదవాఖానలో చికిత్సపొందుతున్న 104 ఉద్యోగి ముత్యాలు(45) ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మధురానగర్ కాలనీలో నివాసం ఉంటున్న ముత్యాలు ప్రస్తుతం డీఎంహెచ్‌వో కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. అప్పులు ఉండడంతో తరచూభార్య రజితతో ఘర్షణ పడుతుండేవాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో అప్పులు తీర్చలేక శనివారం మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసు కొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. కాగా దవాఖానలో చికిత్సపొందుతున్న ముత్యాలు పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తుండగా ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై తల్లి అంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుంటలోపడి వ్యక్తి మృతి

బిజినేపల్లి, డిసెంబర్ 22 : ప్రమాదవశాత్తు కుంటలోపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం.. బిజినేపల్లికి చెందిన కృష్ణయ్య (45) గ్రామ సమీపంలోని ఈదులకుంట వద్ద కాలుజారి కుంటలో పడినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి బయటకు తీసేలోపే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య యాదమ్మతోపాటు ఇద్దరు సంతానం ఉన్నారని స్థానికులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
EDUCATION
★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఇండ్లసర్వే ప్రారంభమయ్యేనా..?

ఆందోళనలో దోమల పెంట గ్రామస్తులు

దోమలపెంట గ్రామం

దోమల పెంట, డిసెంబర్ 22 : మండలంలోని దోమల పెంట రాష్ట్ర సరిహద్దులో గ్రామాలైన దోమలపెంట, ఈగల పెంట, పాతాళగంగా, మత్స్యకారుల కాలనీల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఇంకా ప్రారంభం కాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పేదలకు ఇండ్లు కట్టించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకం ప్రారంభించారు. దోమల పెంట పంచాయతీ పరిధిలో ఇండ్ల కోసం 536 మంది దరఖాస్తులు చేసుకున్నారు. డిసెంబర్13 నుంచి 30 వరకు సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దోమల పెంట లో ఇప్పటివరకు సర్వే నోచుకోలేదని, ప్రభుత్వం ఇచ్చినటువంటి గడువు పూర్తవుతుందన్నారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉండడం వలన జిల్లా అధికారులు కూడా తమ గ్రామాలపై శ్రద్ధచూపడం లేదని, మమ్ములని పట్టించుకునే నాథులు లేరని గ్రామస్తులు వాపోతున్నారు. అన్నిగ్రామాల్లో సర్వే జరుగుతుందని మా గ్రామంలో జరగడం లేదని, ఇకనైనా అధికారులు దోమల పెంటపై దృష్టి సారించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అర్హులైన లబ్ధిదారులకి పథకాలు వచ్చే విధంగా చూడాలని గ్రామ ప్రజలు, లబ్ధిదారులు కోరుతున్నారు.

సిబ్బంది కొరతతో ఆలస్యం

సిబ్బంది కొరత వలన సర్వే ఆలస్యమైందని సోమవారం నుంచి పూర్తి స్థాయిలో సర్వే జరుగుతుందని తెలిపారు.
- జగదీశ్, ఎంపీడీవో

నవోదయలో చదవడం అదృష్టంగా భావించాలి

విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్, పూర్వ విద్యార్థులు

బిజినేపల్లి, డిసెంబర్ 22 : విద్యార్థులు జవహర్ నవోదయలో సీటు లభించి ఇక్కడ విద్యనభ్యసించడం అదృష్టంగా భావించాలని ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వట్టెం గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 30వ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవోదయలో విద్యనభ్యసించిన వారు ఎన్నో ఉన్నతశిఖరాలు అధిరోహించారు. పలు డోల్లో విద్యార్థులు ఇక్కడే చదివిన వారు ఉన్నారన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ.. నవోదయ పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థుల నుంచి పూర్తి సహకారం అందిస్తామన్నారు. గత రెండేండ్ల క్రింద 10, 12వ తరగతిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు నాడు వట్టెం నవోదయలో మొదటి బ్యాచ్ విద్యార్థులైన జ్యోతి రాధిక, ప్రవీణ్ల సౌజన్యంతో ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాస్కరా చారి, రమేశ్‌గౌడ్, రంజిత్‌కుమార్, వెంకటిరెడ్డి, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

నవోదయ పూర్వవిద్యార్థుల కమిటీ ఎన్నిక

అనంతరం నవోదయ పూర్వ విద్యార్థుల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజేశ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీహరి యాదవ్, శివశంకర్, ట్రెజరర్‌గా భరత్‌కుమార్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శిగా సుబ్బరాయుడు, కార్తిక్, జనరల్ సెక్రటరీగా ప్రణీత, రామకృష్ణారెడ్డి, జాయింట్ సెక్రటరీగా సత్యనారాయణ, అఖిల తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేంద్రంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలి

- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్

కొల్లాపూర్‌లో నిరసన తెలుపుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 22 : అమిత్‌షా వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ నెల 24వ తేదీన జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్, నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్‌లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయవతి తీవ్రంగా ఖండించారని తెలిపారు. ఈ సందర్భంగా 24వ తేదీన దేశంలోని బీఎస్పీ శ్రేణులంతా నిరసన కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా నాలుగు అసెంబ్లీ శ్రేణులు, కార్యవర్గం పెద్దఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ జిల్లాఅధ్యక్షుడు పృథ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షుడు కల్యాణ్, నాయకులు హర్ష, బాలనాగులు, ఖాసిం ఉన్నారు.

నేడు నిరసన

అచ్చంపేట, డిసెంబర్ 22 : అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన కేంద్రహోం శాఖమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా అచ్చంపేటలో సోమవారం మధ్యాహ్నం 2గంటలకు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి రాష్ట్రమంత్రి జూపాల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యేలు రాజేశ్‌రెడ్డి, నారాయణరెడ్డి, మెగారెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. బీజేపీ అధికారం చేపట్టినప్పటి నుంచి దళితులను ఎక్కడపడితే అక్కడ అవమానిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్ నాయకులు గోపాల్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 22 : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని తాలుకా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్‌ను నిండుసభలో అపహాస్యం చేసిన అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ దేవదాసు, కోకన్వీనర్‌లు బండిశ్రీను, బిజ్జవేణు, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుసంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

- బీఆర్ఎస్‌నేత అప్పల శేఖర్‌గౌడ్

చార కొండ, డిసెంబర్ 22 : రైతుసంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని బీఆర్ఎస్ నేత అప్పల శేఖర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని చంద్రాయన్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ప్రతిరైతుకూ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పి తీరా చూస్తే అరకొర రుణమాఫీ చేసి చేతులు దులుపుకొన్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన హామీలపై చర్చించకుండా అధికారపార్టీ నేతలు బీఆర్ఎస్ పార్టీపై విషం చిమ్మారని విమర్శించారు. రైతులకు రైతుభరోసా ఇవ్వకుండా ఎగనామం పెట్టేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక గత ప్రభుత్వం వల్లే ఇవ్వలేక పోతున్నామని చెప్పడం విడూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు మాని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ సత్యయ్య గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

గేట్‌వాల్ లీకేజీలు.. పట్టించుకోని అధికారులు

ఊర్కొండ, డిసెంబర్ 22 : మండలంలోని నర్సంపల్లిలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద గత కొన్ని రోజులుగా గేట్‌వాల్ లీకేజీతో నీరు వృథాగా పోతోంది. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని మాజీసర్పంచ్ నిరంజన్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్యాంక్ లీకేజీతో గ్రామంలో ఉన్న ఇండ్లలోకి నీరు చేరుతుండటంతో ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇకనైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వాహనాల తనిఖీ.. కేసు నమోదు

ఉప్పునుంతల, డిసెంబర్ 22 : పోలీస్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలకేంద్రంలో ఆదివారం నేర నివారణ చర్యల భాగంగా వాహనాలను తనిఖీ చేశామని ఎస్సై వెంకటిరెడ్డి తెలిపారు. తనిఖీలో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు 8ట్రాక్టర్లు, 6ఆటోలు, 15 బైక్‌లు మద్యంమత్తులో వాహనాలను నడిపిన ఇద్దరు డ్రైవర్లను పట్టుకొని కేసులు నమోదు చేసి జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

ఉమ్మాపూర్‌కు కార్యదర్శిని కేటాయించరూ !

- లాంగ్‌లీవ్‌లో కార్యదర్శి

వంగూరు, డిసెంబర్ 22 : మండలంలోని ఉమ్మాపూర్‌లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న భాగ్యలక్ష్మి కొన్నిరోజుల నుంచి దీర్ఘకాలిక సెలవులోకి వెళ్లింది. దీంతో గ్రామానికి అధికారులు కొత్తగా ఎవరిని నియమించకపోవడంతో పాటు ఇన్‌చార్జిని సైతం కేటాయించక పోవడంతో గ్రామంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తీవ్రమైన చలి నేపథ్యంలో వాతావరణ ప్రభావంవల్ల గ్రామంలో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం వున్నది. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేయాల్సిన పంచాయతీ కార్యదర్శి లీవ్‌లో వెళ్లడంతో ఉపాధిలో పని చేసే టీఏను సర్వే కోసం నియమించినట్లు సమాచారం. సర్పంచుల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో అధికారుల పాలన కొనసాగుతుంది. ఉన్న తాధికారులు గ్రామపాలన చూడాల్సిన అధికారులు తమకు ఏం పట్టనట్లూ వ్యవహరిస్తూ పాలనను గాలి కొదిలేశారు. పారిశుధ్యంతో పాటు పలు సమస్యలు అధికారులకు స్వాగతం పలుకుతున్నాయి. ప్రజాపాలన అంటూ గళం ఎత్తుకున్న కొత్తసర్కారులో గ్రామాలకు కార్యదర్శులు లేకుండా పాలన చేస్తారా అని గ్రామస్థులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా గ్రామానికి కార్యదర్శిని కేటాయించి గ్రామాభివృద్ధికి తోడ్పాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో విజయ భాస్కర్‌ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి లాంగ్ లీవ్‌లో వెళ్లిందని, కొత్తగా రిక్రూట్‌మెంట్ అయితే తప్పా గ్రామానికి కార్యదర్శిని కేటాయించలేమన్నారు.

పాడుబడిన వ్యవసాయ బావిలో మొసలి

- రెండురోజులుగా పట్టుకునేందుకు ప్రయత్నం

మొసలి ఉన్న పాడుబడిన బావి ఇదే

కోడేరు, డిసెంబర్ 22 : మండలంలోని నర్సాయపల్లి శివారులోని ఓ పాడుబడిన వ్యవసాయ బావిలో మొసలి ఉండటంతో పట్టుకునేందుకు రెండురోజులుగా అటవీశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. నర్సాయపల్లికి చెందిన బైర పోగు రామకృష్ణ అనే రైతు వ్యవసాయపొలంలోని పాడుబడిన బావిలో మూడు రోజుల కిందట మొసలి కనిపించడంతో సాయిబాబు అనే వ్యక్తి కొల్లాపూర్ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో కొల్లాపూర్ అటవీశాఖ అధికారులు గద్వాల ఫారెస్టు రేంజ్ నుంచి ముగ్గురు వ్యక్తులతో కూడిన రిస్కుటీంను రప్పించారు. అటవీశాఖ నుంచి బీట్ ఆఫీసర్లు వెంకటయ్య, ముజీబ్, నవీన్, శివ, ఇతర సిబ్బంది కలిసి శనివారం ఆదివారం రెండురోజులుగా బావిలో మోటర్లను అమర్చి నీటిని ఎత్తిపోశారు. అయితే బావిలో 8 ఫీట్లలోతు వరకు బురద ఉండడంతో మొసలి బురదలోకి జారుకున్నదని బీట్ ఆఫీసర్ వెంకటయ్య తెలిపారు. సోమవారం వేరే రిస్కుటీంను తెప్పించి మొసలిని పట్టుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆదివారం రాత్రి వరకు ప్రయత్నం చేసినా మొసలిని పట్టుకోలేక పోయారు.

పైప్‌లైన్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

భగీరథ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 22 : మండలంలోని రంగాపూర్ గ్రామం నుంచి ఉమామహేశ్వరాలయ కొండపైకి మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటిని అందించేందుకు పైపులైన్ పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ భూమి పూజ చేసి ప్రారంభించారు. కొండకింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఈవో శ్రీనివాస్‌తో పాటుతో కలిసి పరిశీలించారు.

యూటీఎఫ్ అధ్యక్షుడిగా నసీర్

అధ్యక్ష, కార్యదర్శులుగా ఎంపికైన నసీర్, రాధాకృష్ణ

తిమ్మాజిపేట, డిసెంబర్ 22 : మండల యూటీఎఫ్ అధ్యక్షుడిగా ఎండీ నసీర్ ఎన్నిక య్యారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా నసీర్, ప్రధానకార్యదర్శిగా రాధాకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎల్లయ్య, హారిక, కోశాధికారిగా లక్ష్మణ్, కార్యదర్శులుగా మరికొంతమందిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికతను కల్పించాలన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 22 : జనవరి 1వ తేదీన భీమ్ కోరేగావ్ జిల్లా పూణే మహారాష్ట్రలో శౌర్యదివాస్ అనే మహోత్తరమైన కార్యక్రమంలో భాగంగా నివాళులర్పించేందుకు వెళ్లే కార్యక్రమానికి సంబంధించి మాలమహానాడు ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చంటి మాట్లాడుతూ.. యుద్ధవీరుల విరోచిత పోరాటానికి చిహ్నంగా ఉన్న ఈ స్తూపం దగ్గర నివాళులర్పించడానికి వేలసం ఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, నాయకులు శ్రీను, చంద్రయ్య, రమేశ్, యాదయ్య, చెన్నయ్య, నరేశ్, మహేశ్ తదితరులు ఉన్నారు.

మానవహక్కుల సంస్థ మండల కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, డిసెంబర్ 22 : ప్రపంచ మానవ హక్కుల సంస్థ మండల కమిటీని ఆదివారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలలా ధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా శుభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాజు, సహాయ కార్యదర్శిగా సుధాకరాచారి, ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శివయ్య తదితరులు ఉన్నారు.

నేడు రక్షిత మహిళా సొసైటీ వార్షికోత్సవాలు

అచ్చంపేట, డిసెంబర్ 22 : పట్టణంలోని కన్యాకపరమేశ్వరి ఆలయంలో సోమవారం సాయంత్రం 3 గంటలకు రక్షిత మహిళా సొసైటీ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షురాలు జయమ్మ ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీబీయం ట్రస్టు చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ పాల్గొంటారని తెలిపారు. రక్షిత మహిళా సొసైటీ స్థాపించి తొమ్మిదేండ్లు పూర్తిచేసుకొని పదో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు జరుపనున్నట్లు తెలిపారు. తొమ్మిదేండ్లలో సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలపై, మరింత విస్తరించేందుకు చర్చిస్తామని తెలిపారు. సహకారం అందిస్తున్నవారందరికీ ధన్యవాదములు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

వెల్దండ, డిసెంబర్ 22 : సీఎం సహాయనిధి పేదలకు వరం అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దాపూర్‌కు చెందిన ప్రమోద్‌కు మంజూరైన రూ.13వేలు సీఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే గ్రామంలో బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, రాజశేఖర్, ఆంజనేయులు, అనిల్‌కుమార్, విజయ్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి భూమిపూజ

చారకొండ, డిసెంబర్ 22 : మండలంలోని జేపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి మాజీసర్పంచ్ రవీందర్ రెడ్డి నేతలు పవన్ నాయక్, వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేసినట్లు చెప్పారు. అన్నివర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్‌రావు, నరేందర్, రమేశ్, లక్ష్మయ్య, సీతారాములు, చిన్నవెంకటయ్య, ముత్యాలమ్మ, అరవింద, పార్వతమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరాలయంలో చోరీ

తాళాలు పగులగొట్టి ఉన్న దృశ్యం

బిజినేపల్లి, డిసెంబర్ 22 : మండలంలోని మంగనూర్‌లో చౌడేశ్వరి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయంలో చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆలయం తాళం పగులగొట్టి గుడిలోకి ప్రవేశించిన దుండగులు గర్భగుడి చిలుకును ధ్వంసంచేసి 51తులాల వెండి కిరీటం, 24 తులాల వెండిగొలుసు, 10తులాల తొట్టెల, కండ్లు, బిల్లలు, బంగారు తాళిబొట్టు, అమ్మవారికి సంబంధించిన రెండుచీరలు దొంగిలించినట్లు తెలిపారు. 107 తులాల వెండి ఆభరణాలు, 2 మాసాల బంగారం తోపాటు మొత్తం రూ.1లక్షా50వేల సామగ్రి దొంగిలించారు. ఘటనపై గ్రామస్తుడు మాసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.